శ్రీ వేంకటేశ్వరాయ నమః

పూర్వ శ్రీనివాసము

చెళ్లపిళ్ల బంగారేశ్వర శర్మ

ప్రథమ ముద్రణ : 500 ప్రతులు 1985
ద్వితీయ ముద్రణ : 500 ప్రతులు 2001

వెల : అమూల్యము

విషయసూచిక

ప్రతులకు :
చెళ్లపిళ్ల లక్ష్మీనరసమ్మ
C/o. Ch.V.M. శాస్త్రి
డోరు నెం. 5-92-37
దేవపురం 3వ లైను
గుంటూరు, ఫోన్ : 357 147

ముద్రణ : తారకప్రభ ప్రింటర్స్, పెద్దాపురం.



కీ॥ శే॥ చెళ్లపిళ్ల బంగారేశ్వర శర్మ
శ్రీమతి లక్ష్మీనరసమ్మ

అభినందన



"పువ్వు పుట్టగానే పరిమళించు" అనునట్లు కవి, పండితులు, విద్యావేత్త, సంస్కృత సాహిత్యములందు మంచి పట్టు కలిగిన కీ॥శే॥ వెల్లపిల్ల బంగారేశ్వరశర్మగారు రచించిన ఈ "పూర్వశ్రీనివాసము" ఆయనకు శ్రీ వేంకటేశ్వరునిపై గల భక్తిభావమునకు మచ్చుతునక వీరు రచించిన "ఉత్తర శ్రీనివాసము ద్వితీయ భాగము" మా కళాభారతి సంస్థద్వారా ఆవిష్కరణ, మరియు వీరికి రాష్ట్ర చేనేత సంఘాధ్యక్షులు మాజీ మున్సిపల్ ఛైర్మన్ అయిన గౌ॥ శ్రీ ముప్పన రామారావుగారిచే సన్మానించితిమని తెలుపుటకు ఆనందించుచున్నాము మరియు వీరి శ్రీమతి లక్ష్మీనరసమ్మ "భక్తి మణిమాల" మరియు ఈ పూర్వశ్రీనివాసములో రచించిన కీర్తనలు, పాటలు, పద్యములు చదువరులకు సులభశైలిలో ఉన్నవి. దీనిని బట్టి వీరికి

శ్రీ వేంకటేశ్వరునిపై గల భక్తి తత్పరతకు నిదర్శనముగా ఉన్నది. సహజముగా ఆమె పండిత తనయ [శ్రీ శ్రీ భళ్లమూడి రామమూర్తి శాస్త్రి. అన్నపూర్ణమ్మలకు ద్వితీయ కుమార్తె] ఆమె పంచపాండవుల వంటి పుత్రులను ఉన్నతవంతులుగా తీర్చిదిద్దిన మాతృమూర్తి. మరియు ఆమె నా సోదరి. అంతటి భక్తిభావములు కలిగిన శ్రీమతి వక్కపిక్క లక్ష్మీనరసమ్మగారికి వారి కుటుంబమునకు శ్రీ వేంకటేశ్వర స్వామి, పరమేశ్వరుడు మరియు మరిడమ్మ అమ్మవారు మంచి ఆయురారోగ్యములను ఇచ్చి కాపాడుదురని నా అభిలాష.

మలిముద్రణ చేసిన ఈ "పూర్వ శ్రీనివాసము" ఉగాది శ్రీ వృషనామ సం॥ పర్వదినమున ఆవిష్కరించు భాగ్యము మా కళాభారతి సంస్థకు కలిగినందులకు ఆనందించుచున్నాము.

పెద్దాపురం
20-3-2001

ఇట్లు
భళ్లమూడి సూర్యనారాయణమూర్తి
జూ॥ వెటరనరీ ఆఫీసర్ [ప. సం. శాఖ]
కళాభారతి అధ్యక్షులు
రామారావుపేట, డోర్ నెం. 2-2-37

శ్రీ వేంకటేశాయనమః

శ్రీ వేంకటేశ్వర సుప్రభాతము

శ్రీకాంతా! నరశార్దూ
లా! కౌసల్యా కుమారకా! గోవిందా!
లోక త్రయి రక్షింపగ
వేకువ విధులెల్ల దీర్ప వేగమె లెమ్మా! 1

సకల లోకైక జనని! దుష్ట మధుకైట
భారి వక్షో విహారిణీ! అనుపమాన
దివ్య సుందరమూర్తి! శ్రీదేవి! అశ్రి
త జన వరదాత్రి! సుప్రభాతమ్ము నీకు 2

తామరస నేత్ర! సుప్రభాతమ్ము నీకు
సుప్రసన్న రాకాచంద్ర సుందరముఖ!
హరిహరాజాంగ నార్చిత చరణ కమల!
సత్కృపామతి! వేంకటేశ ప్రియసతి! 3

అత్రి ముఖ సప్త ఋషులు గాయత్రి గొలిచి
వేల్పుటేటి తామరపూలు వేలు దెచ్చి
నీదు పాదముల్ పూజింప నిలిచినారు
ధరణి సుర వంద్య! సుప్రభాతమ్ము నీకు.

హరవిరించి షణ్ముఖ వాసవాదు లగు ది
విజులు పఠియించు చంద్రు త్రి విక్రమాది
చరిత; వాసర శుద్ధి భాషాపతి పఠి
యించు; సుప్రభాతము వేంకటేశ! నీకు. 5

కమల ఘన నారికేళ పూగ ద్రుమాది
పాలికా సుగంధ భరిత వాయువులవె
మెల్లగా వీచు చున్నవి మేలుకొనుము
ధరణి సురవంద్య! సుప్రభాతమ్ము నీకు. 6

పాత్రల మిగిలిన యరంటిపండ్లు పాయ
సము భుజించియున్నిల్యలోచనములగు శు
కములు పలుకుచున్నవి పంజరముల నుండి
సుప్రభాతమ్ము నీకు భక్త ప్రసన్న! 7

తన విపంచి మీటి మధుర స్వనము లొలయ
తావ కానంత చరితమ్ము దేవ మౌని
పాడుచున్నాడు భాషా ప్రభావ మెనయ
సుప్రభాతమ్ము నీకు భక్త ప్రసన్న! 8

నికటు సరసీ కమలగర్భ నిరుపమ, మక
రంద పాన తుందిలములై భ్రమర తతులు
ప్రకటు ఝుంకార గీతముల్ పాడునవిగో
ధరణి సురవంద్య! సుప్రభాతమ్ము నీకు. 9

కుంభములు దిక్కద కరీంద్ర కుంభములు ప
రస్పరమ్ము యుద్ధమున దారసిలు శంక
దధి మథించు కాంతలు చేయు ధ్వనుల దోచె
సుప్రభాతమ్ము నీకు భక్త ప్రసన్న! 10

పద్మగత భృంగ చయము కువలయ సుంద
రాంగ లక్ష్మి జేకొన యుద్ధముం దొనర్చ
భేరి మ్రోయించినట్లు ఝుంకారములను
వినుము సుప్రభాతము నీకు వేంకటేశ! 11

శ్రీమహిత! లోకబాంధవ! శ్రీనివాస!
వరద! జగదేక సత్కృపా వనధి! తిర్ప
తి గిరి దేవాలయ మనోజ్ఞ దివ్యమూర్తి!
సుప్రభాతమ్ము నీకు భక్త ప్రసన్న! 12

అజహరాది సనందనాదులు త్రిజగములకు
భద్రముగా పుష్కరిణీ మగ్ని ద్వారమందు
తలలపై బెత్తములు దాల్చి నిలిచినారు
సుప్రభాతమ్ము నీకు భక్త ప్రసన్న! 13

వేంకటాద్రి శేషాచల వృషభశైల
వృషగిరీంద్ర నారాయణాద్రి గరుడాద్రు
లనెడు పేర్ల నీ వుండు కొండను బిలుతురు
సుప్రభాతమ్ము నీకు భక్త ప్రసన్న! 14

విహగరాజ గజాధిరాజ హయరాజ
సర్పరాజ మృగాధిరాజములు గొలువ
వచ్చె స్వస్వాధికార ప్రభావవాంఛ
సుప్రభాతమ్ము నీకు భక్త ప్రసన్న! 15

రవి శశాంక బుధ గురు శుక్ర శని భౌమ
రాహు కేతువుల్ విపుల నిర్జర సభా ప్ర
ధాను లెల్లరు నీ దాస దాసులయ్య!
సుప్రభాతమ్ము నీకు భక్త ప్రసన్న! 16

తావకాంఘ్రి ధూళిమయ మస్తకులు స్వర్గ
మోక్ష నిరపేక్ష నింక రాబోవు కల్ప
మెంచి వ్యాకులపాటు కల్గించుకొంద్రు
సుప్రభాతమ్ము నీకు భక్త ప్రసన్న! 17

నీదు గోపురాగ్రము చూచి నిలిచి స్వర్గ
మోక్షముల రెంటి ద్యజియించు బుద్ధి గలిగి
మర్త్యలోక వాసము చాల మంచి దంద్రు
సుప్రభాతమ్ము నీకు భక్త ప్రసన్న! 18

శ్రీ మహీనాయకా! కృపామృత సముద్ర!
అఖిల లోక శరణ్య దేవాదిదేవ!
గరుడ ముఖ భక్త పూజితా! కమల నేత్ర!
సుప్రభాతమ్ము నీకు భక్త ప్రసన్న! 19

పద్మనాభ! వైకుంఠ! శ్రీవత్సచిహ్న!
వాసుదేవ! మాధవ! చక్రపాణి! ఆశ్రి
త జన పారిజాత! పురుషోత్తమ! మురారి!
సుప్రభాతమ్ము నీకు భక్త ప్రసన్న! 20

తరుణ సౌందర్య విజిత కందర్ప దర్ప!
లోక జననీ కుచాంభోజ లోల దృష్టి!
మంగళప్రద సద్గుణ మహితమూర్తి!
సుప్రభాతమ్ము నీకు భక్త ప్రసన్న! 21

నీవె మత్స్య కూర్మ వరాహ నృహరి కుబ్జ
పరశురామ రాఘవరామ బలదశార్హ
కల్కి రూపములం భూమి గాచినావు
సుప్రభాతమ్ము నీకు భక్త ప్రసన్న! 22

పుష్కలైలా లవంగ కర్పూర మిశ్ర
తీర్థ గంగాంబు సంపూర్ణ దివ్య హేమ
కుంభములు దాల్చి యున్నారు క్షోణిసురులు
సుప్రభాతమ్ము నీకు భక్త ప్రసన్న! 23

భానుడుదయించు వికసించు వారిజములు
నలుదెసల ద్విజారావమ్ము లొలయు లోక
భద్రతాసక్తి వైష్ణవుల్ వచ్చియుంద్రు
సుప్రభాతమ్ము నీకు భక్త ప్రసన్న! 24

నలిన జాదుల్ మహర్షుల్ సనందనాది
యోగివర్యులు మంగళాద్యుచిత వస్తు
హస్తులై నిల్చియున్నవా రమరవంద్య!
సుప్రభాతమ్ము నీకు భక్త ప్రసన్న! 25

శ్రీనివాస! భూరి గుణైక సంధు! భవ జ
లధి సముత్తరణైక వారధి! దయా స్వ
భావ! వేదాంత వేద్య సంపత్ప్రభావ!
సుప్రభాతమ్ము నీకు భక్త ప్రసన్న! 26

భవదమల సుప్రభాతమ్ము భక్తిమీర
నెవడు పఠియించునో వేంకటేశ! యా సు
జనుడు మోక్షమ్ము నొందు ప్రజ్ఞను గడించి
భక్త కోటి కాదర్శ ప్రవర్తను డగు. 27

శ్రీ వేంకటేశ స్తోత్రము

కోమలీ కుచ చూచుక కుంకుమమున
నరుణితమ్మైన నీలదేహమ్ము గలుగు
నబ్జపత్రాక్ష! అఖిల లోకైకనాథ!
వేంకటాచల నాయకా! విజయివగుము. 1

కమల జష డాస్య పంచముఖ ప్రముఖ స
మస్త దేవతా నాయక మౌళి మణివి
వరదుడవు శరణాగత వత్సలుడవు
మమ్ము రక్షింపుమో వృషక్ష్మాధరేశ! 2

పాపముల్ చేసినాడ నపారముగ మ
హాపరాధముల్ గావించినట్టివాడ
సదమల కృపాకటాక్ష వీక్షణము లలర
నను క్షమించి రక్షింపుము నలిననేత్ర! 3

భక్త సంతతికి నభీష్ట వరము లీయ
వేంకటాచలాగ్రంబున వెలసియున్న
కలియుగావతార పురుషాగ్రణి వటంచు
వేదములు నిన్ను స్తుతియించు వేంకటేశ! 4

వేణు నాద సంప్రీత గోపీ సహస్ర
కోటి నడుమ నంబుజ బాణ కోటి రమ్య
మూర్తివై వారి దనియించు పుణ్యపురుష!
నిన్ను దక్క నన్యు నెఱుంగ నేను దేవ! 5

రమ్య గుణ వారినిధి! దాశరథి! వరప్ర
ద! జగదేక ధనుర్ధరా! ధైర్యశాలి!
రఘుకులాంభోధి సోమ! శ్రీరామ! శ్రీశ!
సత్కృపాంబుధీ! వరము లొసంగుమయ్య! 6

భూతనూజా మనోహర మూర్తివీవు
చంద్రమండల సుందరాస్య కమలుడవు
దైత్య పాలాంధకార విధ్వంసక రవి
వద్భుత ప్రభావుండవయ్య! రఘురామ! 7

చారు ముఖు నుదార హృదయు సకల భక్త
సులభసాధ్య సౌఖ్యప్రదు లలితగాత్రు
సదమలానుజు దివ్యాస్త్ర శస్త్రకుశలు
రాము నిను దక్క నొరుగొల్వ మేము దేవ! 8

శరణ మెవ్వండు వేంకటేశ్వరుడు దక్క
సంతతము వేంకటేశ్వరు సంస్మరింతు
వేంకటేశ్వరా కరుణించి ప్రియముచేసి
నన్ను రక్షింపుమయ్యా! అనాథనాథ! 9

త్వత్పదాంభోరుహార్చనా తత్పరమతి
వచ్చితిని దూరముననుండి భక్తినొక్క
సారి నేజేయు పూజకుం జాల నలరి
నిత్యసేవా ఫలమ్ము నందింపుమయ్య! 10

ఉచిత విద్యా వివేక శూన్యుండనగుట
సలిపియుందును పెక్కు దోషములు నేను
కరుణమై నన్ను క్షమియించి కావుమయ్య!
విపుల తర భక్తి భజియింతు వేంకటేశ! 11

శ్రీ వేంకటేశ్వర ప్రపత్తి

హరి జగన్నాథు వేంకటేశ్వరు వరించి
వక్షమందుండి క్షమగల్గు పద్మ పీఠ!
జలజ భూషితపాణి! శ్రీసతి! భగవతి!
భక్త వత్సల! జగదంబ! వందనములు. 1

భక్త వత్సలా! ఆశ్రిత పారిజాత!
సర్వలోకేశ! సర్వజ్ఞ! సర్వశేషి!
స్వామి! సర్వలోకాధార !సత్కృపాబ్ధి!
శరణమగు నాకు నీ దివ్య చరణయుగము. 2

నూపురముల పర్యంతముండు సుమనముల
సతమనుభవించుచు దనివిసనక మరల
మరల గోరుచునుండు నీ చరణ యుగము
శరణమగు నాకు భవముక్తి సాధనమ్ము. 3

అరుణ సుమనోహర సుగంధ భరిత భాస
మాన సద్యోవికాస సంపన్నములగు
తావకామల పాదపద్మములు నాకు
శరణములగు మనశ్శాంతి సాధనములు. 4

ఛత్ర శంఖ సుధాపాత్ర చక్ర వజ్ర
పద్మ కల్పవృక్షాంకుశ ధ్వజముఖ పర
తత్వ శుభచిహ్న సంశోభితమ్ము నాకు
శరణమగు వేంకటేశ్వర చరణయుగము. 5

పాదతలరాగ నిర్జిత పద్మరాగ
బాహ్య తేజస్తిరస్కృత వజ్రనీల
నఖధవళకాంతి విజిత చంద్ర కిరణమ్ము
శరణమగు వేంకటేశ్వర చరణయుగము. 6

శ్రీ మహాసాధ్వి చివురుగంజేత నొత్త
గందునంతటి సుకుమార సుందరమ్ము
వాఙ్మనోతీత సమ్యక్ప్రభాకరమ్ము
శరణమగు వేంకటేశ్వర చరణయుగము. 7

శ్రీ వసుంధరా నీళాది శీలవతుల
పల్లవారుణ హస్త సంపర్కలబ్ధ
సాంద్రరాగ ప్రభాపూర సారమయము
శరణమగు వేంకటేశ్వర చరణయుగము. 8

సంతతానమత్పద్మజ శంకరాది
మకుట కోటిరత్న ప్రభామహిత దీప
రచిత రమణీయ దివ్య నీరాజనమ్ము
శరణమగు వేంకటేశ్వర చరణయుగము. 9

మించు 'విష్ణోఃపదేపరమేశ'వోక్తి
'మధ్వఉత్స' మంత్రమనుతమై మధువిరోధి
కరతల ప్రదిష్టము నీదు చరణ యుగము
శరణమగు నాకు భవముక్తి సాధనమ్ము. 10

శరణువేడ జూపించిరి శక్రజునకు
భక్తుడనగు నాకొఱకు నీపాణి సరసి
జముల జూపించినావు నీ చరణయుగము
శరణమగు నాకు నీ దివ్య చరణయుగము. 11

కాళియ ఫణ మాణికమస్తక శ్రుతిశిఖ
టాటవీ వేంకట మహీధరాగ్ర భక్త
సంయమి హృదయ సంస్థిత చరణయుగము
శరణమగు నాకు భవముక్తి సాధనమ్ము. 12

వాడని త్రిలోక రంజక ప్రసవయుగము
వేంకటక్ష్మాధర శిఖాలంకరణము
సకల జన మనోనయన రంజనకరమ్ము
శరణమగు వేంకటేశ్వర చరణయుగము. 13

లన్నిటిని బోలియును సమంబై తనరుచు
భక్త లోక ప్రథమసేవ్య పావనమ్ము
సుజన శిశుసుధా కుంభ వక్షోజ యుగము
శరణమగు వేంకటేశ్వర చరణయుగము. 14

కరుణ రుణవాళముని చూపు మన శరణము
సంసరణ తారక దయా ప్రసన్నమైన
సతత సత్వోత్తరార్చిత చరణయుగము
శరణమగు నాకు భవముక్తి సాధనమ్ము. 15

ముక్తి సంధాత్రి సంతత భక్త వరద
పద్మ నీవలె; ఆయమ్మ బాయకుండు
నమల గుణనిధీ! నన్ను గాపాడుమయ్య
శ్రీ మనోహరా! భవదీయ సేవకుండ! 16

పుష్పాంజలి

రచన : చెళ్లపిళ్ల లక్ష్మీనరసమ్మ

1. దుష్ట బుద్ధులతో గూడి దురితములను
జేయకుండంగ నన్ను రక్షించినావు
మోక్షదాయక విజ్ఞాన మూలకములు
నాదు హృదయంబునందున నాటినావు.

2. వడ్డికాసుల దైవమా! వరద శ్రీని
వాస శ్రీ వేంకటేశ! నీ భక్తురాల
సర్వదా నిన్ను భజియింతు సకల లోక
పాలకా వేంకటాచల ప్రభువరేణ్య.

ఆదిత్యహృదయము

[సంస్కృతమునందలి ఆదిత్యహృదయమునకు అనువాదము]

ఎదుట రావణుం గన్గొని కదనమునకు
సిద్ధపడియు నాలోచనా బద్ధహృదయు
డైన యుద్ధపరిశ్రాంతు నమరవంద్యు
రఘుకులాంభోధి చంద్రుని రామచంద్రు. 1

చేరఁ జని రామ రావణ ఘోరసమర
దర్శనాపేక్ష దేవతా తతులతోడ
వచ్చియున్న యగస్త్యర్షి వరుఁడు సత్త్
వః ప్రభావ సపన్నుండు పలికెఁ బిదప. 2

దేనిచే యుద్ధ రంగమ్ములోన వైరి
తతుల గెలుతువో యా సనాతన రహస్య
ధర్మమార్గమ్ము వివరింతు; దాని వినుము
బాహుబల సంప దధిక! భూపమణి! రామ! 3

నాశ రహితమ్ము శత్రువినాశ కరము
పుణ్యవంతమ్ము శుభద మ్మగణ్య జయ స
మృద్ధి కారణ మ్మాదిత్య హృదయ; మెపుడు
భక్తితో దానిజపియింప వలయు మనము. 4

సర్వమంగళకర మంగళ మఖిల శుభద
మౌను సర్వపాపంబుల సంహరించు శమము
సకల చింతా శోకముల ప్రశమన మౌను
పుణ్య మిదియు ఆయుర్వృద్ధిని మాయు పరమమ్ము. 5

రశ్మిమంతు సముద్యంతు నిను నిను
దేవాసుర నమస్కారం బొందిన
భాస్కరుని భువనేశ్వరుని వివస్వంతు సదర
భక్తితో బూజింపుము భవ్యచరిత! 6

సర్వ దేవాత్మకుండు ప్రసన్న మూర్తి
పరమ తేజస్వి రశ్మిభావనుం డీతండు
లోకముల దేవతాసుర గణములను
కిరణములచేత సతతము రక్షించు చుండు. 7

ఇతడు బ్రహ్మ విష్ణుండును శివుడు నితండు
శంకరుండు స్కందుడు ప్రజాపతియును
త్రిదశపతియు కుబేరుండు మృత్యువును య
ముండు సోముండు వరుణుం డతండె రామ! 8

సూర్యుడే పితరులును వసువులు సాధ్య
లశ్వినులు మరుత్తులా వర్తకాల వాయు
వులును మనువులు వాయు వనలుడు ప్రజల
ప్రాణములు ఋతుకర్త ప్రభాకరుండు. 9

సూర్యుడే సవిత ఖగుండు సవిత
ఖగుడు పూష ప్రకాశ సదృశ కిరణుడు
స్వర్ణ సదృశుడు భానుండు స్వర్ణరేత
ముండును దివాకరుండు పితరుండు రవియు. 10

అతడు హరిదశ్వుడును సహస్రార్చి సప్త
సప్తియు మరీచిమంతుడు సకల తిమిర
నాశకరుడు శంభుడు శోకనాశకరుడు
దంశుమంతుండు మార్తాండుడు త్వష్టాతుడు. 11

శిశిరుడు హిరణ్యగర్భుండు శిశిర నాశ
కుండును తపనుండును భాస్కరుండు రవియు
అదితి పుత్రుండు శంఖుండు అగ్నిగర్భుం
డమర బృందాధిపంద్యుండు కమల హితుడు 12

వ్యోమనాథుండు తమోభేది
భద్రకర ఋగ్యజుస్సామపారగుండు
వరుణమిత్రుండు ఘనవృష్టిభాగ్యశాలి
వింధ్య వీధికా సంచార వేగుడితడు 13

ఆతపియు మండలియు మృత్యు వాగమవిదు
డరుణవర్ణుండు తేజస్వి యఖిలభువన
భావనుండును విశ్వస్వరూపుడు కవి
వివిధ వస్తుకారణమూర్తి పింగళుండు 14

అఖిల నక్షత్ర తారాగ్రహాధి నాథ !
సర్వ తేజోప దధిక తేజస్వి! విశ్వ
భావనా! ద్వాదశాత్మ! యపార భక్తి
నీకు నభివందనమ్ముల నేనొనర్తు. 15

ప్రాగ్గిరి శిరోధరా! నీకు వందనమ్ము
పశ్చిమాద్రి ధరా ! నీకు వందనమ్ము
భాగ్యదాయక జ్యోతిర్గణాధి నాథ !
దినపతి ! సూర్యదేవ ! వందనము నీకు. 16

విజయ భద్రస్వరూపక! విజయశీల!
యస్మదభివందనమ్ము హర్యశ్వ! నీకు
నంజలింతును నే సహస్రాంశు! నీకు
నదితి నందన! నీకు నే నంజలింతు. 17

వీరముఖ్య! ఉగ్ర! నీకు వినతి శతము
ప్రణతిఁ గావింతు నేను సారంగ! నీకు
వారిజ ప్రబోధా! నీకు వందనమ్ము
నీకొనర్తుఁ బ్రచండా! యనేక నతులు. 18

నళినసంభవ హరి ఫాలనయననాథ!
సూర్య! యాదిత్యరూప తేజోగుణాఢ్య!
సర్వ భక్షకా! దేవ! భాస్వంత! రౌద్ర
మూర్తి! భక్తితో నీకుఁ గైమోడ్తు నర్క! 19

తిమిర సందోహనాశక! హిమవినాశ!
శత్రుసంహారకా! సువిశాలరూప!
దేవ! నానాకృతఘ్న మృతిప్రదా! స
మస్తతేజోధినాథ! నమస్కరింతు. 20

తప్తచామీకర ప్రభాతతశరీర!
కమలమిత్ర! వహ్నీ! విశ్వకర్మ కేలు
మోడ్తు భక్తితో నేను దమోవినాశ!
నీకు రుచి భాసురశరీర! లోకసాక్షి. 21

లోకముల నాశనమ్ము సల్పు దినకరుఁడు
తత్ప్రభుండె సృజించును సమస్త భువనములఁ
గిరణములచేత నీటి నింకించియును ద
పింపఁజేసియు నతఁడె వర్షింపఁజేయు. 22

సుప్తజీవులందునఁ బరి వ్యాప్తుఁ డగుచు
మేలుకొని యుండు నెప్పుడు మిత్రుఁ డర్కుఁ
డగ్నిహోత్ర స్వరూపుఁ డబ్జాప్తుఁ డతడె
యగ్నిహోత్రులు వొందు యజ్ఞాదిఫలము. 23

ఆగమమ్ములు నాల్గును యజ్ఞములును
సకల యజ్ఞాది సంప్రాప్త సత్ఫలమ్ము
నెన్ని పనులు లోకమ్మున నున్న యవియొ
యా యఖిల కార్యముల ఫలమ్ము ప్రభుండె. 24

ఆపదలు గలిగిన సమయమ్ము నందు
భయద కాంతారములయందు భయములందు
నెవడు ధ్యానించు నాదిత్యహృదయ మతఁడు
కష్టముల్ వొందకుండ సౌఖ్యపడురామ! 25

దేవదేవు జగత్పతిన్ నీవు నిశ్చ
లాంతరంగత నాదిత్యు నర్చ చేయు
మిద్ది ముమ్మాఱు జపియించు నెవడతండు
యుద్ధమందున విజయమ్ము నొందగలుఁగు. 26

ఈ క్షణమ్మున రావణునింక నీవు
దీర్ఘ బాహు సంపన్న! వధింపఁగలుగు
దనుచు వచియించి యపుడగస్త్యముని చంద్రుఁ
డరిగె మును తాను వచ్చినయట్టి త్రోవ. 27

అధిక తేజస్వియగు రాముఁడావచనము
లాలకించి చింతఁదొలంగి యచలచిత్త
త జపియించె నాదిత్యహృదయము సూర్య
దేవు కరుణాసమంచిత దృష్టికొఱకు. 28

విక్రమాఢ్యుండు దశరథ ప్రియకుమారుఁ
డాచమనమును మూడు పర్యాయము లొన
రించి శుచియయ్యెను దదేకదృష్టి సూర్యుఁ
గాంచుచు జపించి ధనువును గాంచియలరె. 29

రావణునిజూచి సంప్రీత భావుఁడగుచు
యుద్ధ సన్నద్ధుఁడై సమీపోర్విఁజేరి
రామచంద్రుండు రావణ రాక్షసాధి
పతివధ క్రియానిశ్చిత భావుఁడయ్యె. 30

దేవతాసమూహము వెంటరా విశేష
ముదిత హృదయుండును బ్రసన్న మూర్తియగుచు
రావణ వినాశన మెఱింగి రవి వచించె
రామచంద్రునితోడఁ ద్వరపడుమనుచు. 31

పుష్పాంజలి

(రచన : వెల్లపిల్ల లక్ష్మీనరసమ్మ)

ఊర్ధ్వ పుండ్ర భాసురఫాల! ఉత్సవముల
మిగుల శ్రమియించి యుంటివి పవలు గడచె
సమయమాయె పవళింప సారసాక్ష!
ఆలసించిన మంగమ్మ యలుగ వచ్చు. 1

అమ్మ మాయమ్మ అపరంజి బొమ్మయైన
మేలిమంగమ్మ దయతోడ నేలుకొమ్మ!
లోక కళ్యాణ దాయక ప్రాకటముగ
రేయి మిన్నక గడిచి పోనీయకయ్య! 2

సుమాంజలి

(రచన : చెళ్లపిళ్ల లక్ష్మీనరసమ్మ)

1 నాలోని భావాలే పూమాలలుగా జేసి
ఏ వేళ నీ పూజ నేజేతురా క్రిష్ణా
ఏ వేళ నీ పూజ నేజేతురా ॥నా॥

2 మనసనే మాణిక్య సింహాసనము నీకు
ఆసనమ్ముగ జేసి అనుదినము
నీపూజ నేజేతురా క్రిష్ణా అనుదినము
నీపూజ నేజేతురా ॥నా॥

3 కలువరేకులకళ్ళ కాంతులు వెలయించి
ఘనమైన దీపమ్ము నేజేతురా క్రిష్ణా
ఘనమైన దీపమ్ము నేజేతురా ॥నా॥

4 నాద బ్రహ్మను నా నోట వెలయించి
నారాయణాయని నీ భజన నేజేతురా
క్రిష్ణానారాయణాయని నీ భజన నేజేతురా ॥నా॥

5 మాటిమాటికి చిగురులెత్తే ఆశలన్నీ దూసిపోసి
మాటిమాటికి చిగురులెత్తే ఆశలన్నీ దూసిసోసి
హారతులుగా నేజేసెదా క్రిష్ణా హారతులుగా నేజేసెదా
॥నా॥

రక్తాక్షి

ప్రాతస్సమయ లోకబాంధవబింబ భా
స్వద్రాగ పూర్ణ ప్రసన్న ముఖము
ఆపన్న జనరక్షణామలదీక్షాంక
రక్తతిలక భాసురనిటలమ్ము
జనపాలన విధాన ఘనలోప సంభవ
క్రోధారుణిత నేత్ర కువలయములు
ఆంధ్ర ప్రజానురాగాతిశయ ప్రభా
వితకృపార్ద్ర కటాక్ష వీక్షణములు

అభయదానవాగ్దాన ముద్రాంకిత నవ
పల్లవారుణ కోమల పాణియుగము
విక్రమాదర్శ కాంతి దీపింపజేయ
వచ్చె నేడు రక్తాక్షి సంవత్సరమ్ము.

అరుణోదయమున నిద్దురనుండి మేల్కాంచి
అభ్యంగన స్నానమాచరించి
సావధానముగ సంధ్యావందనముచేసి
భక్తి గాయత్రి జపంబొనర్చి

తిరుపతి వేంకటేశ్వర సుప్రభాతమ్ము
జదివి యష్టాక్షరీ జపము సలిపి
షడ్రసోపేత భోజనము గావించి ర
క్తాక్షి పంచాంగమ్ము నాలకించి

నూతనోత్సాహవంతులరై తనరుచు
నాంధ్ర సోదరులారా! రక్తాక్షి చైత్ర
పాడ్యమి సోమవారమ్ము వత్సరాది
యిడు శుభాకాంక్షలందుకొండింపెసంగ. 2

కాలాను కూలమ్ముగా నీల మేఘముల్
పృధివీ తలమున వర్షించుగాక
సహజకల్పిత సార సంపన్నమగు నేల
పంటల్ సమృద్ధిగా పండుగాక
నిత్యావసర వస్తునికరమూల్యమ్ములు
పూర్వస్థితికి తగ్గి పోవుగాక
అశ్రాంత శాంతి సౌఖ్యములతో ఆంధ్రావ
ని ప్రజానీకమ్ము నెగడుగాక

జాతిమత కులద్వేషముల్ సడలుగాక
పారమార్థిక తత్వ విద్యారహస్య
మెల్లెడ ప్రకాశమానమై యెసగుగాక
భవదనుజ్ఞ రక్తాక్షి సంవత్సరంబ! 3

ఈ భరతోర్వి రాజ్యసభ
కెన్నికలన్ జరిపించి భారత
ప్రాభవ వైభవంబుల స్థి
రంబుగ నిల్పగజాలు సభ్యులన్
భూభరణ క్రియా నిపుణ
బుద్ధి బృహస్పతులైన మంత్రులన్
శోభిలదెచ్చి భారతికి
సొంపెసగింపుము నూతనాబ్దమా! 4

మదనావతారుడై మద్యము సేవించి
మానభంగము సేసి మసలువాడు
రాజకీయములందు ప్రాభవమ్ము గడించి
హంతకుండై కీర్తినరయువాడు
మోదమ్ముతో బిల్చి మోసమ్ము గావించి
లక్షలార్జించిన బిక్షుకుండు
నేరమ్ములంగాచి వారిచ్చు లంచాల
నానందపడు ప్రభుత్వాధికారి

నేటి రక్తాక్షి వీక్షణ ధాటికోడి
కూపములలోన బడి యడంగుదురుగాక
ధర్మ దేవత నాల్గు పాదముల నడచి
త్రినగ సీమ భద్రత ప్రసాదించుగాక 5

సాహిత్య ప్రాంత మహారణ్యంబునందెవరి
  అన్యకంఠంబులాపని యత్నశాలు
దాంత యోగల విద్య పండగించి వరించ
  నింత నేర్చని నిక్షేపాన జనుడు
నవకాంత నెదురుగా విద్య యద్దంబైన
  దద్దంచుకొని చొప్పు దక్షతిరి
అప్రియ భాషణంబులకు కంకిరించక
  అనయంబు హితవాక్యనాయకుండు

అనుపమానురాగ రక్తాక్షి యూపు
అధరాధిమానముల తొప్పోదపడుదు
సుప్రసిద్ధుడై మన ఆంధ్ర సోదరులకు
సాజ్ఞ బంధుడై మేలు చేయుదురు గాక

రాజరాజ నరేంద్ర రాజేంద్ర సంపూజి
  తాంధ్ర పద్య విద్యాయుండైన సుకవి
ఖ్యాన భారత పంచమామ్నాయ మాంధ్రీక
  రించిన నైపి కోర్త్యసుతుండు
సవ్యాంధ్ర శబ్ద చింతామణి గ్రంథమ్ము
  సంఘటించిన శబ్ద శాసనుండు
తదనంతర కవీంద్ర హృదయారవింద ని
  త్యానంద సంధాయ కాంధ్రవాణి

నన్నయాంధ్ర సత్కవి నిఖిల నాయకుండు,
సంస్కరింతము చేయన్న సాత్త్వని మన
మాంధ్ర భాషాభిమానుల మాంధ్రకవుల
మంజరింతము సత్య విద్యాను రక్తి

అన్నపూర్ణాయుక్తుడైన విశ్వేశ్వర
  స్వామి కృపా కటాక్షముల కలిమి
బాలాత్రిపుర సుందరీలోల చంద్రశే
  ఖర సత్కృపా కటాక్షముల కలిమి
శ్రీ భద్రకాళికా ప్రియ వీరభద్రుని
  సద్యః కృపా కటాక్షముల కలిమి
పద్మావతీ ప్రాణపతియైన వేంకటే
  శ్వరుని కృపా కటాక్షముల కలిమి

జనని మరిడీమహాలక్ష్మి చలువ కలిమి
పరమ సత్యామహాశక్తి కరుణ కలిమి
తల్లి పరదేశశక్తి సత్కరుణ కలిమి
గలుగుగాక పెద్దాపురస్థులకు శుభము

ఈ జన్మము నాకొసగిన
తేజంబవు నీవు నేను స్థిరభక్తి మెయిన్
పూజింతెద నారోగ్య
శ్రీ జేకూర్పుము నిరుపమకృప రక్తాక్షి!

సుమాంజలి

(రచన : చెళ్లపిళ్ల లక్ష్మీనరసమ్మ)

1వ కీర్తన

1 తిరుమల పురమదిగో శ్రీ అలమేలు మంగదిగో ॥తి॥

2 భూలోకమాతా పూజింతునమ్మా శ్రీపద్మావతీదేవి ....
భక్తులబ్రోచే భారంబునీదే
పాలింపరావమ్మ పద్మావతీ ॥తి॥

3 అపరాధ శతములు ఎన్నో గావించితి
అవి తలపబోకమ్మా అరమరలేల అలమేలు మంగమ్మా
కృపజూడవమ్మా
స్థిర సౌఖ్యములనిచ్చి రక్షించుమా ॥తి॥

4 కష్టాలపాలై కడగండ్లు పడితి కాపాడ రావమ్మా
మంగాపురంబున భక్తుల బ్రోచుచు
అలరారుచున్నట్టి పద్మావతీ
శరణంటి రక్షించి కాపాడుమా ॥తి॥

2వ కీర్తన

1 మా మనసు రంజిల్లగా మా యింట వెలసివున్నావులే
మము గన్న మాయమ్మ అలమేలు మంగమ్మ
మాకదే చాలులేవమ్మ ॥మా॥

2 అనురాగవల్లి ఓ కల్పవల్లి
అలమేలు మంగమ్మ అందుకో మా పూజ
అందుకోవమ్మ నీపతి దేవుతో గూడి
అందుకోవమ్మ మాకదె చాలులేవమ్మ ।మా।

3 అఖిలలోకేశ్వరి అలమేలు మంగమ్మ
అవతారమూర్తివి ఆదిశక్తివమ్మ
అందుకో మా పూజలందుకోవమ్మ
అందుకో మా పూజలందుకోవమ్మ
మాకదె చాలులేవమ్మ. ।మా।

3వ కీర్తన

అంతా నీవే అన్నీ నీవే నా అంతరంగమున నీవే
మా చింతలు దీర్చి బ్రోచేవాడవు నీవే
నీ లీలలు నేపొగడలేను వేంకటేశ్వరా ।అం।

1 పుట్టింతువు నీవే జీవుల గిట్టింతువు నీవే
ఇది నీ లీలా వేంకటేశ్వరా ।అం।

2 ఆశాపాశాలతో మమ్ము బంధించి సృజియించినావు
అంతులేని ఆవేదనలు కల్పించినావు
ఆకలి మంటల పాల్జేసి దాగుడుమూతలు ఆడేవు
ఇది యేమి లీలా వేంకటేశ్వరా ।అం।

4వ కీర్తన

1 నీ కథలన్నీ! నిరతము వినినా
మా పాపాలన్నీ! పరుగిడునోయి కృష్ణా ॥నీ॥

2 ఆకలి దప్పుల! మాపేమరచి
అంతరంగము ఆనందముతో
గంతులు వేయును గోపాలా ॥నీ॥

3 ఆపదలందున అడుకొనే ఉపదేశాలు ఎన్నెన్నో చేసి
మమ్మాదుకొనిన మహిమాన్వితుడవు గోపాలా ॥నీ॥

5వ కీర్తన

ఏడుకొండల వాడా ఓ వేంకటేశ
ఏమిటో నీ మాయ ఎరుగ రాదోయీ ... ।ఏ।

1 మాటలు కరువాయె పాటలు రావాయె
మాటిమాటికి నీ మనసులో కలతాయె ।ఏ।

2 కనులారా నినుచూడ కడు వేడ్క తోడ
కడుదూరముననుండి కదలి వచ్చినను
కనులెత్తి చూడక నామాలు దిద్దుకొని
నిలిచినా వేమయ్యా ।ఏడుకొండల।

పాట నాగుండె నిండ నీ ఉంటుంటే నీ అండనే నేనుంటుంటే
నీ కొండకొచ్చి చూసేదేముంటుంది
నీ కొండకొచ్చి చేసేదేముంటుంది
శంఖ చక్రధారీ సర్వలోక సంచారీ ॥నా॥

1 ఆకాశము నీ ముఖబింబముగా గాలియే నీ ఊపిరిగా
సూర్యచంద్రులే నీ కన్నులుగా
ఈధరయే నీపదయుగ్మముగా
కనిపించుచు నాకన్నుల కెదుట
శంఖ చక్రధారీ సర్వలోక సంచారీ ॥నా॥

2 నేను, నాది అనేది ఏదీ లేనేలేదు
నాలో స్పందన నీదే ప్రభూ నాలో స్పందన నీవే ప్రభూ
శంఖ చక్రధారీ సర్వలోక సంచారీ ॥నా॥

పాట నా గుండెలో నుండి నాట్యమాడే స్వామి
నీ జాడలన్నీ కనుగొంటినే కనుగొంటి
కనుగొంటి నిను నేను కనుగొంటినే ॥నా॥

1 అంతరంగములోన వింతగా నర్తించు
ఆత్మేశ నినుగన అణువణువు పులకించి
పరవశత్వములోన మునిగి తేలుచుండేవ ॥నా॥

2 తలపులన్నీ నిలిపివేసి మనసు నీ వశము జేసితె
కాలమంతా కలసిరాదా ఘనియై దివిగా వెలిగిపోదా
॥నా॥

1. అదిగో అదిగో అదిగో ప్రయాగ పుణ్యక్షేత్రం
ఆ దరిదాపులే శౌనకాశ్రమం
అచ్చట జరుగును ప్రతి నిత్యం
ఆ భగవానుని గుణకీర్తనం ॥అ॥

2. సూత మహాముని వినిపింపగా
శ్రోతలౌ శౌనకాది మునులందరు విని
జీవన్ముక్తులై చరితార్థత నొందగా ॥అ॥

3. అందము ఐశ్వర్యము
ఎందరెందరో బంధువులున్నను
అందరానిది ఆత్మతత్వము
అందుకొనుటకై మందిరములపై మమత వీడి
మాధవ దేవుని మదిలో నిలిపి
ధ్యానించవలె తరగని భక్తితో ॥అ॥

4. నిశ్చల చిత్తము నిర్మోహత్వము
ఉజ్వల భావికి ఊపిరికాగ
శ్రద్ధతో మనము సిద్ధపడినచో
ఆ అదృష్టము మనల వరించును ॥అ॥

అదిగో మంగాపురమ్మ మాయమ్మ యదిగో
తల్లి పద్మావతీదేవి దలతు మెల్ల
యపుడు భక్తితో రక్షింపుమమ్మ యనుచు
నఖిల సంపదలిచ్చి కాపాడుమనుచు.